.... నిపుణ పేజీల్లో ....
- భారత్‌లో అతిపెద్ద మానవ నిర్మిత సరస్సు?
- ది జ్యువెల్ ఇన్ ది క్రౌన్ ఆఫ్ ది కశ్మీర్ అంటే?
- భాము కనుమ ఏయే దేశాలను కలుపుతుంది?
- ప్యాంగ్ సాంగ్ కనుమ కలిపే ప్రాంతాలు ఏవి?
- ఏడాదికి భారత్ గ్రహించే సౌరశక్తి ఎంత?

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

- అమెరికాలోని ఫ్రెస్నోలో కులవివక్షపై నిషేధం
- ఆన్‌లైన్ గేమింగ్‌పై 28శాతం పన్ను అమల్లోకి
- తెలంగాణలో జీఎస్టీ వసూళ్లు 5,226 కోట్లు
- రాష్ట్రంలో మరో మూడు రోజులు వర్షాలు
- పదిరోజుల్లోపే గ్రూప్-4 ఫైనల్ కీ

-లోపలి పేజీల్లో..

సోమవారం MONDAY 2.10.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12 +16/12 Pages: 12 +16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 118 ‖ వెల (Price) రూ.6.50 | మహాత్మా గాంధీ జయంతి

సోమవారం, సూర్యోదయం: 6-06, సూర్యాస్తమయం: 6-04. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: తదియ ఉదయం 7-36 వరకు, తదుపరి చవితి. నక్షత్రం: భరణి సాయంత్రం 6-25 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 7-36 నుంచి ఉదయం 9-06 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-29 నుంచి పగలు 1-17 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-52 నుంచి పగలు 3-40 వరకు. అమృతకాలం: పగలు 1-48 నుంచి పగలు 3-20 వరకు. సంకష్టహర చతుర్థి చంద్రోదయం రాత్రి 8-21 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఆదివారం నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతున్న ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు

# నమ్మకం కేసీఆర్.. అమ్మకం మోదీ

▸ ప్రధాని తన పేరును అదానీగా మార్చుకోవాలి

అటు బీజేపీ అయినా, ఇటు కాంగ్రెస్ అయినా.. వాళ్లకు కడుపు నొప్పి ఉండది. కష్టపడి సాధించుకున్న ఈ తెలంగాణ మీద వాళ్లకు ప్రేమ ఎన్నటికీ ఉండది. మళ్లీ ఎన్నటికైనా ఈ గులాబీ జెండానే.. మన కేసీఆర్ నాయకత్వమే మనకు శ్రీరామరక్ష. తప్పకుండా కేసీఆర్‌ను గెలిపించుకుందాం.. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం. ఈ రాష్ట్రంలోని పేదలు, రైతులు, బడుగులు అందరి గొంతుకై ముందుకు తీసుకుపోతున్న కేసీఆర్‌ను కండ్లలో పెట్టుకొని కాపాడుకుందాం.. హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టిద్దాం.

- మంత్రి కేటీఆర్

- సింగరేణిని తాకట్టు పెట్టే ఆలోచనే తప్ప మోదీ మనసులో తెలంగాణ లేదు
- ప్రధాని హోదాలో అబద్ధాలు చెప్పొచ్చా?
- బీఆర్‌ఎస్‌ది బరాబర్ కుటుంబ పాలనే
- 4 కోట్ల మంది ప్రజలు మా కుటుంబమే
- 2 సార్లు రుణమాఫీ చేసింది ఒక్క కేసీఆరే
- గోదావరిఖని, పెద్దపల్లి సభల్లో కేటీఆర్
- మందమర్రి, క్యాన్‌పల్లిలో రోడ్‌షో

మంచిర్యాల/ కరీంనగర్ అక్టోబర్ 1(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : 'కేసీఆర్ అంటే నమ్మకం.. మోదీ అంటే అమ్మకం' అని మునిసిపల్, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. అదానీ అనే దోస్తు కోసం సింగరేణిని తీసుకుపోయి తాకట్టుపెట్టాలని చూస్తున్నాడని, బొగ్గు గనుల్ని వారికి రాసిచ్చి సింగరేణిని నాశనం చేయాలన్న ఆలోచన ఒక్కటే తప్ప మోదీ మదిలో తెలంగాణ లేనే లేదని విరుచుకుపడ్డారు. ప్రధాని తన › 2వ పేజీలో

- తెలంగాణపై మోదీ సవతి ప్రేమ: గుత్తా
- రాష్ట్రానికి మోదీ అన్యాయం: హరీశ్
- 'పాలమూరు' ఊసేది?: సింగిరెడ్డి
- మోదీ వచ్చిపోవుడేనా: శ్రీనివాస్‌గౌడ్
- గిరిజన ఓట్ల కోసం కుట్రలు: సత్యవతి
- ఇప్పుడా గిరిజన వర్సిటీ?: ఎర్రబెల్లి

› 4

# గుజరాత్‌కు కోట్ల మూటలు
# తెలంగాణకు ఓటు మాటలు

ఐదేండ్లు గడిచాక అబద్ధపు హామీలు

## ఇదీ ప్రధాని మోదీ రాజకీయ నీతి

- మోదీ స్వరాష్ట్రానికి 9 ఏండ్లలో 6 లక్షల కోట్లు
- తెలంగాణకు మాత్రం ఉత్త ఎన్నికల ముచ్చట్లు
- తొమ్మిదేండ్లయినా విభజన హామీలు నెరవేర్చలే
- ఏ ఒక్క ప్రాజెక్టుకూ జాతీయ హోదా ఇవ్వలే
- ఎన్నికల వేళ పసుపుబోర్డు, గిరిజన వర్సిటీ ప్రకటన
- తెలంగాణకు గతంలో ఇచ్చిన హామీలన్నీ కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని ప్రజానీకం పట్టు
- మిగతా రాష్ట్రాల్లా నిధులివ్వాలని డిమాండ్



2014 మేలో పగ్గాలు చేపట్టింది మొదలు సొంత రాష్ట్రం గుజరాత్‌కు నిధుల వరద పారించడాన్ని ప్రధాని మోదీ ప్రథమ కర్తవ్యంగా పెట్టుకొన్నారు. ఆ రాష్ట్రంలో 2014 నుంచి ఇప్పటివరకూ దాదాపు రూ.40 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. ఇందులో మోదీ రూ.6 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను గుజరాత్‌కే తరలించారు. తెలంగాణలో 9 సార్లు పర్యటించినా ఒక్క హామీ నెరవేర్చలేదు.

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): ఎన్నికలున్నా.. లేకున్నా ప్రధాని మోదీ సొంత రాష్ట్రానికి నిధుల వరదపారుతున్నది. గడిచిన తొమ్మిదేండ్లలో ఆ రాష్ట్రంలో మోదీ పర్యటనలకు హద్దే లేదు. వెళ్లిన ప్రతిసారీ అక్కడ హామీల వర్షమే. వాటి విలువ దాదాపు రూ.6 లక్షల కోట్లకుపైనే. అదే సమయంలో తెలంగాణలోనూ పలుదఫాలుగా పర్యటించిన ప్రధాని మోదీ ఇక్కడ ఉత్త హామీలు.. పనికిరాని ముచ్చట్లు తప్ప చిల్లిగవ్వ విదిల్చలేదు. తొమ్మిదేండ్లు గడుస్తున్నా విభజన హామీలు నెరవేర్చింది లేదు. తాజాగా, › 4వ పేజీలో



వాణిజ్య సిలిండర్‌పై
## మళ్లీ మోత

ఏకంగా రూ.209 పెంచిన కేంద్ర ప్రభుత్వం › 7

వరుసగా 4వ నెల విమాన ఇంధన ధరలు పెంపు

## దళిత ఇంజినీర్‌పై సహోద్యోగుల దాడి

దొంగతనం ఆరోపణలతో బాధితుడిపై కులదూషణ

బీజేపీ పాలిత గుజరాత్‌లో ఘటన › 7



## సైనికులకూ కేంద్రం ధోకా

వైకల్య పెన్షన్ నిబంధనలు కఠినతరం

10 ఏండ్ల సర్వీసు ఉంటేనే వర్తిస్తాయని షరతు

కేంద్రంపై మాజీ సైనికుల సంఘం ఆగ్రహం › 7

సాధారణ ఉద్యోగులకు లేని నిబంధనలు సైనికులకా?

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 65 per dozen | 124 | 212 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 146 | 241 |

Conditions Apply

Issued in the interest of consumers



అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల జాయింట్ యాక్షన్ కమిటీ, సీఐటీయూ, ఏఐటీయూసీ యూనియన్ల ప్రతినిధులతో ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు

# అంగన్‌వాడీలకు పీఆర్సీ

- ప్రభుత్వ ఉద్యోగులతోపాటు జీతాల పెంపు
- మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులు విడుదల
- 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులకు లబ్ధి
- మంత్రులు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్‌తో సీఐటీయూ, ఏఐటీయూసీ చర్చలు సఫలం
- సమ్మె విరమిస్తున్నట్టు ప్రకటించిన జేఏసీ
- ప్రభుత్వ నిర్ణయాలపై అంగన్‌వాడీల హర్షం
- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

హైదరాబాద్, అక్టోబర్1 (నమస్తే తెలంగాణ): అంగన్‌వాడీ టీచర్లపై తెలంగాణ ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. త్వరలో ప్రకటించబోయే పీఆర్సీలో అంగన్‌వాడీలను కూడా చేర్చాలని నిర్ణయించింది. మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులను సైతం విడుదల చేసింది. పలు డిమాండ్లతో సమ్మెకు దిగిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల జాయింట్ యాక్షన్ కమిటీ, సీఐటీయూ, ఏఐటీయూసీ యూనియన్లతో ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదివారం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో తక్షణమే సమ్మెను విరమిస్తున్నట్టు చర్చల్లో పాల్గొన్న సంఘాల నేతలు ప్రకటించారు. హరీశ్‌రావు నివాసంలో జరిగిన చర్చల్లో అంగన్‌వాడీల డిమాండ్లు, తదితర సమస్యలపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు త్వరలో › 3వ పేజీలో

# రేపు రాష్ట్రానికి సీఈసీ

- ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించనున్న కేంద్ర ఎన్నికల సంఘం
- వివిధ విభాగాల అధికారులతో సమీక్షలు, సమావేశాలు
- రాష్ట్రంలో మూడు రోజుల పాటు పర్యటన




హైదరాబాద్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్నది. ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన కోసం భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఈ నెల 3 రాష్ట్రానికి రానున్నది. మూడు రోజుల పర్యటనలో భాగంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీవ్‌కుమార్ సారథ్యంలోని 17 మంది అధికారుల బృందం మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటలకు హైదరాబాద్ చేరుకుని హోటల్ తాజ్‌కృష్ణాలో బస చేస్తుంది. అక్కడే సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తుంది. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో సమావేశమవుతుంది. సీఈసీ బృందం రాకతో అతిత్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్నట్టు తెలుస్తున్నది. రాష్ట్రానికి రానున్న ఎన్నికల అధికారుల బృందంలో ఎలక్షన్ కమిషనర్ అనూప్‌చంద్ర పాండే, అరుణ్ గోయల్, › 8వ పేజీలో

**కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల పర్యటన షెడ్యూల్**

| | | |
|---|---|---|
| అక్టోబర్ 3 | మ.2.30 | రాజకీయ పార్టీల ప్రతినిధులతో భేటీ |
| | సా.5.00 | ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో భేటీ |
| | సా.6.30 | సీఈవో, సీఏపీఎఫ్, ఎస్పీఎన్‌వో నోడల్ అధికారుల ప్రజెంటేషన్ |
| అక్టోబర్ 4 | ఉ.9.30 | కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో సమావేశం |
| అక్టోబర్ 5 | ఉ.9.15 | ఓటర్లు, దివ్యాంగ ఓటర్లు, యువ ఓటర్లతో సమావేశం |
| | ఉ.11.00 | సీఎస్, డీజీపీతో సమావేశం |
| | మ.1.00 | మీడియా సమావేశం |



# 19,020 డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ నేడు

గ్రేటర్ పరిధిలో లబ్ధిదారులకు పట్టాలు అందించనున్న మంత్రులు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 1(నమస్తే తెలంగాణ) : సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీకి మరోసారి సమయం ఆసన్నమైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇప్పటివరకు రెండు దఫాలుగా పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రభుత్వం పంపిణీ చేసింది. తాజాగా మూడో దఫా 36 వేల ఇండ్లను రెండు దశలలో ప్రభుత్వం అందించనున్నది. తొలిదశలో సోమవారం 19,020 మందికి ఇండ్ల పట్టాలను అందించనుండగా, › 3వ పేజీలో

# కాంగ్రెస్‌లో అమ్మకాల లొల్లి

## భాగ్యలక్ష్మి గుడికి చేరిన హస్తం నేతల పంచాయితీ

- రేవంత్.. 10 కోట్లు, 5 ఎకరాలు తీసుకున్నావని ఒప్పుకో
- లేదా అమ్మవారి ముందు ఒట్టు వెయ్: కొత్త మనోహర్‌రెడ్డి
- 'కొత్త' ఆరోపణలతో పీసీసీ చీఫ్‌పై ఫిర్యాదుల వెల్లువ
- ఈడీ వద్ద తేల్చుకుంటానన్న పార్టీ బహిష్కృత నేత

**కాంగ్రెస్‌లో డబ్బుకే ప్రాధాన్యం: మెదక్ డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి**

**టికెట్ రాకుంటే రెబల్‌గా పోటీ: టీపీసీసీ సభ్యుడు చింతలపల్లి**

కాంగ్రెస్‌లో టికెట్ అమ్మకాల పంచాయితీ నడుస్తున్నది.పరిస్థితి ఏ స్థాయికి చేరిందంటే.. భాగ్యలక్ష్మి అమ్మవారిపై ప్రమాణం చేయాలని డిమాండ్ చేసేంత. మహేశ్వరం నియోజకవర్గంలో ఓ అభ్యర్థి నుంచి రూ.10 కోట్లు, 5 ఎకరాలు తీసుకొని టికెట్ ఇవ్వబోతున్నారని ఆ పార్టీ బహిష్కృత నేత కొత్త మనోహర్‌రెడ్డి చేసిన ఆరోపణలు ప్రస్తుతం సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ వ్యవహారంపై రేవంత్ నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. › 5

## కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరు?

- మధ్యప్రదేశ్‌లో ప్రకటించినప్పుడు ఇక్కడ ఎందుకు ప్రకటించరు?
- ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో రేగిన చిచ్చు!
- తెలంగాణ, రాజస్థాన్‌లో గ్రూపులు
- ఎవరికి వారే ముఖ్యమంత్రి అభ్యర్థులుగా ప్రకటనలు
- పార్టీ వర్గాల్లో మొదలైన ఆందోళన
- కాంగ్రెస్ అధిష్ఠానంపై తీవ్ర ఒత్తిడి

› 5

• **గురుకుల విద్యార్థినికి ఆసియా కాంస్యం**



గురుకుల విద్యాలయాల్లో వికసించిన తెలంగాణ క్రీడా కుసుమం అగసర నందిని ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడల్లో కాంస్య పతకంతో మెరిసింది. చైనా వేదికగా జరుగుతున్న ఏషియన్ గేమ్స్ మహిళల హెప్టాథ్లాన్‌లో ఆదివారం నందిని కంచు మోత మోగించింది.